# కర్నూలు | నంద్యాల వార్త

26 జూన్, 2023 సోమవారం పేజీలు 4


## శ్రీశైలం భక్తుల సందడితో కిక్కిరిసిన క్యూలైన్లు..!

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్25, ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిరి ్లంగక్షేత్రమైన శ్రీశైల మప ాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తుల రద్దితో క్యూలైన్లన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులతోశ్రీగిరి క్షేత్రమంత జనసంధోహంతో నిండుకుంది.కాగా భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నా నాలు అచరించి తలనీలాలు సమర్పిస్తు తదుపరి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు.కాగా మల్లన్న దర్శనా బాగ్యం కోరకు భక్తుల సంఖ్యా పెరగడంతో అలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందుల తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు. అదే విధంగా భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.



## ఘోర రోడ్డు ప్రమాదం..!

- ముగురు మృతి.. ll మందికి గాయాలు
- వలసకై వెళ్తూ .. అనంత ... లోకాలకు
- ప్రమాద బాదితులంతా హోలగుంద మండల వాసులు

**కోడుమూరు, జులై 25 , ప్రభాతవార్త ః** కోడుమూరు సమీపంలో ఆదివారం తెల్లవారు జామున జరగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గరి మృతి చెందగా మరో 11 మందికి గాయాలకు గురయ్యారు. వివరాల్లోకి వెళ్లితే.. కర్నూలు జిల్లా ఆలూరు తాలుకా హోలగుంద మండలం కొత్తపేట, ఎబ్బటం,తాండ గ్రామాలకు చెందిన 14 మంది గత రాత్రి ఇంటి నుంచి హైదరాబాద్‌కు వలస వెళ్లేందుకు అదే గ్రామానికి చెందిన బొలేరో వాహనం ఎ.పి 39 టిఎక్స్ 246 అనే వాహనంపై ఒకే సామాజిక వర్గం అయిన బోయ వారంతా బయల్దేరారు. హైదరాబాద్‌లో ఒప్పుకొన్న పనిని ముగించుకొని త్వరలో తిరిగి స్వంత ఊరికి వస్తామని తోటి బంధువులకు చెప్పి పయనం అయ్యారు. అయితే వారందరిని ఆ ఊరి నుంచే మృత్యువు వెంటాడింది. బొలేరో వాహనం కోడుమూరు పట్టణం దాటి సమీపంలో ఉన్న పెట్రోల్ బంకు దగ్గర కర్నూలు నుంచి అతి వేగంగా వస్తున్న ఐచర్ వాహనం ఎపి 39 యుడి 9525 నెంబర్ గల వాహనం బొలేరో వాహనంను ఢీ కొట్టింది. బొలేరో వాహనంలో ప్రయాణం చేస్తున్న బోయ







2లో

## రెండు రోజుల్లో రుతుపవనాలు..!



• వివరాలు 2లో

ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాకలో జాప్యం ఏర్పడింది. సాధారణంగా ప్రతి సీజన్‌లోనూ జూన్ 1వ తేదీ నాటికి క్రమం తప్పకుండా కేరళ వద్ద తీరాన్ని తాకుతుంటాయి నైరుతి రుతుపవనాలు. నాలుగైదు రోజుల్లోనే విస్తరిస్తుంటాయి. ఈ సారి మాత్రం దీనికి భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. నైరుతి రుతుపవనాల రాకలో తీవ్ర జాప్యం ఏర్పడింది. దీనికి కారణాలు లేకపోలేదు. అయిదు సంవత్సరాల్లో నమోదైన నైరుతి రుతు పవనాల కదలికలను పరిగణనలోకి తీసుకుంటే- 2018లో మే 29, 2019లో జూన్ 8, 2010లో జూన్ 1, 2022లో జూన్ 3వ తేదీన అవి కేరళ తీరాన్ని తాకాయి. ఇప్పుడు- 5వ తేదీ వచ్చిన వాటి జాడ కనిపించట్లేదు. భారత వాతావరణ కేంద్రం ముందుగా వేసిన అంచనాల ప్రకారం.. ఈ నెల 4వ తేదీ అంటే ఆదివారం నాటికే రుతు పవనాలు కేరళ తీరాన్ని తాకాల్సి ఉంది. ఈ అంచనా తప్పింది. సోమవారం కూడా రుతు పవనాల జాడ కనిపించలేదు. 7వ తేదీ వరకు అవి కేరళ తీరాన్ని తాకకపోవచ్చంటూ వాతావరణ కేంద్రం అభిప్రాయపడింది. దీని ఫలితంగా- రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణాదిన ఎండ తీవ్రత ఎక్కడే గానీ తగ్గట్లేదు. కేరళ తీరం వైపుగా రుతు పవనాల కదలికలు స్తంభించిపోవడానికి కారణాలను వెల్లడించింది వాతావరణ కేంద్రం. ఇప్పుడు రుతు పవనాలపై తాజా అప్‌డేట్ ఇచ్చింది వాతావరణ కేంద్రం. మరో 48 గంటల్లో..




**కర్నూలు, ప్రభాతవార్త :** దేశంలో అత్యధిక వర్షపాతానికి కారణమయ్యే నైరుతి రుతపవనాలు రెండు రోజులలో దేశంలోకి ప్రవేశిస్తాయని వాతవరణ శాఖ అంచనా వేస్తోంది. సాధరణంగా రుతుపవనాలతో వచ్చే తొలకరులతో ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుంది. కాని ఈ ఏడాది ఇప్పటికే దుక్కులు పూర్తయ్యాయి. తుఫాన్ల కారణంగా కురిసిన వర్షాలతో కొన్ని ప్రాంతాలలో విత్తనాలు చల్లి ఖరీఫ్ సాగు ప్రారంభించారు. ఇక నైరుతి రుతుపవనాలు కూడా దేశంలోకి ప్రవేశించనుండటంతో వర్షాకాలం ప్రారంభమవుతుంది. నాలుగు నెలల పాటు నైరుతి రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురుస్తాయి. ఏది ఏమైనా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని చెప్పవచ్చు. ప్రతి ఏడాది జూన్ మొదటి లేదా రెండవ వారంలో తొలకరులు కురుస్తే అప్పుడు ఖరీఫ్ ప్రారంభమవుతుంది. ఈ దఫా తుఫాన్‌ల కారణంగా వర్షాలు కురియడంతో ఖరీఫ్ ప్రారంభించారు. కాగా ఇప్పటికి కూడా నైరుతి రుతుపవనాలు రాకపై స్పష్టత లేదు. వాతవరణ శాఖ అంచనాలు ఇప్పటికే తప్పాయి. తాజాగా రెండు రోజులలో రుతుపవనాలు కేరలను తాకుతాయని ఆపై నాలుగు రోజులలో ఆంధ్ర ప్రదేశ్‌లో విస్తరిస్తాయంటున్నారు. ఆ మేరకు శుక్రవారం రుతుపవనాలు భారత్‌లోకి వస్తాయి. ఆదివారం కేరళ తీరాన్ని తాకుతాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ప్రకటించింది.

## అంతా మాఇష్టం అడిగేవారెవ్వరూ..!?

- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఇటుకల బట్టీలు
- నిబంధనలకు విరుద్దంగా వ్యాపారం
- అధికారుల ఆదేశాలు భేఖాతర్
- నోటీసులతో సరిపెట్టుకున్న రెవిన్యూ అధికారులు
- నూతన రెవిన్యూ అధికారైన స్పందించేనా.?

**ఎమ్మిగనూరు ,ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు పట్టణ శివారు, మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో వ్యవసాయ భూముల్లో నిబంధనలకు విరుద్దంగా బట్టీలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములకు వినియోగిస్తే నాలా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. వ్యాపారులు పన్నుల చెల్లింపును పట్టించుకోవడం లేదు. కాలుష్య నియంత్రణ, భూగర్భ జల వనరులు, పంచాయతీలు, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కొందరు ఏలాంటి అనుమతులు లేకుండానే వ్యాపారులు సాగిస్తున్నారు. వాల్టా చట్టాన్ని తుంగలో తోక్కుతూ చరువులు, వాగులు, ప్రభుత్వ స్థలాల నుంచి ఇటుకలకు అవసరమైన మట్టిని సేకరిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వానికి ఏలాంటి రాయల్టీ చెల్లించడం లేదని తెలుస్తోంది. దాదాపు లక్షలు విలువ చేసే మట్టిని ఇటుకల బట్టీలకు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో పాటు అటవీ ప్రాంతం నుండి కట్టెలను సేకరించి ఇటుకలను కాల్చడానికి వినియోగిస్తున్నట్లు సమాచారం. కొన్ని ఇటుకల బట్టీలు రోడ్డు పక్కనే ఏర్పాటు చేసుకోవడంతో ఇటుకలను కాల్చేటప్పుడు వచ్చే పోగ, దుమ్ము వల్ల వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడ చోటు చేసుకున్నాయి.





• వివరాలు 2లో

ఎమ్మిగనూరు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పుట్టగోడుగుల్లా వెలసిన ఇటుకల బట్టీల నిర్వహకులు అంతా నాఇష్టం ఆడిగేవారెవ్వరూ అన్నట్లు వ్యవహరిస్తున్నారు.ఇటుక దందా ఇష్టారాజ్యం అనే కథనం వార్త దినపత్రికలో మార్చి 14వ తేదిన ప్రచురితమైంది. వార్త కథనానికి స్పందిస్తూ ఎమ్మిగనూరు పట్టణంలోని ఆయా శాఖల నుంచి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలపై తహాశీల్దార్ జయన్న, మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డిల అధ్వర్యంలో ఏప్రిల్ 6వ తేదిన ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు. ఇటుక బట్టీల పరిసర ప్రాంతాలను పరిశీలించి ఆయా శాఖల నుంచి ఇటుక బట్టీల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, అప్పటి వరకు బట్టీల నిర్వాహకులు ఇటుకలను తయారు చెయ్యకూడదని ఆదేశాలు జారీ చేశారు. ఇటుక బట్టీల్లో కార్మికులకు మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని, కార్మికుల పిల్లలను పనిలో పెట్టకోకుండా బడిలో చేర్పాలని హెచ్చరించారు. అధికారుల ఆదేశాలను భేఖాతర్ చేసి అనుమతులు లేకుండా ఇటుకలను తయారు చేస్తే ఇటుక బట్టీల నిర్వాహకులపై చర్యలు తప్ప వని హెచ్చరించారు. అయితే ఇటుకల బట్టీ నిర్వ హకులు అధికారుల మాటలను భేఖాతర్ చేస్తూ నిబంధనలను పక్కన పెట్టి..ఇటుక బట్టీల దందా మూడు పువ్వులు..ఆరు కాయలు అన్న చందంగా..

## స్పాట్ డెత్ రోడ్..!

- ప్రమాదంలో పోతున్న ప్రాణాలు
- ప్రమాద సూచికలు ఏర్పాటు చేయండి

**మిడుతూరు, జూన్25, ప్రభాతవార్త ;**

ఈ రహదారి స్పాట్ డెత్ రోడ్డుగా మారింది. వాహనాల ప్రమాదంలో ప్రాణాలు పోతున్నాయి. ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోతే మరిన్ని ప్రమాదాలకు అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. మిడుతూరు, నందికొట్కూరు రహదారి మధ్యలో ఉన్న పంచముఖీ గోడౌన్ పరివాహ ప్రాంతాల్లో గత కొంతకాలంగా తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు పోతున్నాయి. ఈ రహదారిలో ఏదో ఒక ప్రమాదం జరగడం ఆనవాయితీగా మారింది. దీంతో ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోయిన వ్యక్తుల కుటుంబాలు వీధిన పడుతున్నాయి. రహదారి నేరుగా ఉండడం వల్ల వాహనాలు ఆ ప్రాంతానికి రాగానే వేగాన్ని అందుకుంటున్నాయి. అంతేగాకుండా 20 టైర్లకు పైగా ఉన్న భారీ వాహనాలు ఈ ప్రాంతంలో ప్రతిరోజూ తిరుగుతుంటాయి. ఈ వాహనాలు కూడా ఈ ప్రాంతంలో అదుపు తప్పి రహదారి పక్కలకు దూసుకెళ్లిన సందర్భాలు ఉన్నాయి. కనుక సంబంధిత అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో స్పీడు బ్రేకర్లు లేదా ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. లేదంటే మరిన్ని ప్రాణాలు రహదారి పాలవుతాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## కన్నతండ్రి చేతిలో కొడుకు దారుణహత్య..!



**వెలుగోడు, జూన్ 25, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎస్సీ కాలనీలో ఆదివారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో మారెమ్మ గుడి దగ్గర రామకృష్ణ (35) అనే వ్యక్తి దారుణ హాత్యకు గురి అయ్యాడు. వివరాలలోకి వెళితే రామకృష్ణ మద్యానికి బానిస అయి ప్రతి రోజు తల్లిదండ్రులను, కట్టుకున ్ భార్యను వేధింపులకు గురి చేసేవాడని, అదే క్రమంలో ఆదివారం తెల్లవారుజామున రామకృష్ణకు అతని తల్లిదండ్రుల మధ్య జరిగిన ఘర్షణలో తండ్రి నారాయణ కోపంతో రోకలిబండతో కొడుకు రామకృష్ణ తలపై భాధడంతో అతను అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ సమాచారం తెలిసిన వెంటనే ఎస్సై జగన్‌మోహాన్, ఆత్మకూరు సిఐ సుబ్రమణ్యం సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి సంఘటనపై విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోష్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లుగా తెలిసింది.

## పాఠశాల(ఉర్దు) పక్కన మరుగుదొడ్డి విద్యర్థుల తల్లిదండ్రుల ఆంధోళన..!

- పసి పిల్లల ప్రాణలతో చెలగాటం
- పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణ

పట్టణంలోని కుమ్మరివీధి కాలనీలో ఉన్న ఉర్దు పాఠశాల పక్కనే సామూహిక మరుగుదొడ్డి ఉండడంతో దాని నుండి వచ్చే దుర్గంధంతో పిల్లలు రోగాల బారిన పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు, పాలకులకు ఎన్ని సార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోవడంలేదని పసి పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మహిళలు ఆంధోళన వ్యక్తం చేశారు.




**నందికొట్కూరు, జూన్ 25, ప్రభతవార్త:** దాదాపు 63 మంది విద్యార్థులు ఉన్నారని, పాఠశాలలో ఉన్న బోరు కూడ సామూహిక మరుగుదొడ్డికి ఆనుకొని అత్యంత సమీపంలో ఉండడంతో అందులోంచి చెడు వాసనతో నీరు వస్తుందని ఆనీటితోనే మధ్యాహ్న భోజనం తయారు చేస్తున్నారని అది పిల్లలు తినలేక పోతున్నారని, దీనిని పర్యవేక్షించాల్సిన అధికారులు ఈవైపు కన్నెత్తి కూడా చూడడం లేదని విద్యార్థుల తల్లులు విమర్శించారు. సామూహిక మరుగుదొడ్డి నుండి వచ్చే మురికినీరు ఎటు పోవడానికి లేక పోవడంతో రహాదారిపైకి వచ్చి ధుర్గంధం వెదజల్లుతున్నదని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన పాలకులకు పరిస్థితి వివరించి వినతి పత్రం ఇచ్చామని ఇంత వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు స్పంధించి తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆంధోళనలు చేపడుతామని కాలనీవాసులు హెచ్చరించారు. పిల్లల పరిస్థితి ఇలా ఉంటే మీరు ఏమి చర్యలు తీసుకోలేదా అని ప్రధానోపాధ్యాయురాలుని వివరణ కోరగా స్తానికులతో పాటు మా వంతుగా అధికారులకు, కౌన్సిలర్‌కు ఇక్కడి పరిస్థితి వివరించామని వారు స్పంధించలేదని ఆమె తెలిపారు.



## పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచండి..

: గ్రేవ్ కేసుల్లో తప్పనిసరిగా నిందితులను శిక్షలు పడేలా చర్యలుండాలి..

: కర్నూలు రెంజ్ డిఐజి ఎస్ సెంథిల్ కుమార్..

**కర్నూలు క్రైమ్, జూన్, 25, ప్రబాతవార్త ః** ఆదివారం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయం నుండి కర్నూలు నంద్యాల కడప అన్నమయ్య జిల్లాల ఎస్పీలతో కర్నూలు రేంజ్ డిఐజి ఎస్ సెంథిల్ కుమార్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. రౌడిషీటర్లు ఎన్‌డిపిఎల్ మాదకద్రవ్యాలు కేసులు పెండింగ్ ట్రయల్ కేసుల వివరాలు నిందితుల అరెస్టు ఛార్జిషీటు దాఖలుకోర్టు ట్రయల్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో దిశానిర్ధేశం చేశారు. స్వేచ్ఛకు భంగం కలిగేలా ప్రవర్తించే వారి పై పీడీ యాక్టులు రౌడీషీట్ ఓపెన్ చేయడం రౌడీషీట్ గురించిన వివరాలను జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. నేరస్తులను పోలీసు కస్టడికి తీసుకున్నప్పుడు విచారణ సమయంలో తీసుకోవలసిన పలు జాగ్రత్తలను డిఐజి సూచించారు. కర్నూలు రేంజ్ డిఐజి మాట్లాడారు. ఆయా జిల్లాలోని రౌడీషీటర్స్ పై పటిష్టమైన నిఘా ఉంచాలన్నారు. నేరాలు జరగకుండా చూడాలన్నారు. నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా చూడాలన్నారు. బస్ స్టాండ్స్ రైల్వే స్టేషన్స్ విద్యాసంస్థలు తదితర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించాలన్నారు. గంజాయి విక్రయిస్తున్న నిందితులను గుర్తించి గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడి నుండి అక్రమ రవాణా జరుగుతుందో ఆ మూలాలను గురించి అరికట్టాలన్నారు. మత్తు పదార్దాల అక్రమ రవాణా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి కడప జిల్లా ఎస్పీ కేకేఎస్ అన్బురాజన్ అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు డిఎస్పీలు సిఐలు పాల్గోన్నారు.



# అంతా మాఇష్టం అడిగేవారెవ్వరూ..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** విరాజిల్లుతుంది. మరి ఇంత జరుగుతున్నా బదిలీపై వెళ్లిన అధికారి తనిఖీలు చేసి వదిలేశారు..మరి నూతనంగా భాద్యలు స్వీకరించిన రెవిన్యూ అధికారులైన స్పందించి చర్యలు తీసుకుంటారా..? లేక ఇటుక బట్టీల నిర్వహకులు ఇచే ౨ ముడుపులతో సరిపెట్టుకుంటారో.? వేచి చూడాల్సిందే మరి అంటున్నారు ప్రజలు.

**-కార్మికులకు దక్కని భరోసా..?**

ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులకు ఏలాంటి భరోసా లేకుండా పోయింది. ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ డబ్బులకు తీసుకువచ్చి వారితో వెట్టిచాకీరి చేయించుకుంటున్నారు. ముందుగా కొంత డబ్బు వారికి అడ్వాన్స్ గా ఎరవేసి తక్కువ వేతనంతో ఎమ్మిగనూరు పట్టణంలో పుట్టగొడుగుల్లా వెలసిన ఇటుకల బట్టీల్లో పని కల్పిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పనిచేసే ప్రతి కార్మికుడికి, కార్మికురాలికి బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీయాలి. కార్మికులు ఎక్కడైతే పనిచేస్తారో అక్కడ రేకులతో షెడ్డు నిర్మాణం, స్నానం చేయడానికి మరుగుదోడు తాత్కలికంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కార్మికుల పిల్లలు చదువుకు దూరంగా కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. వారానికి ఒకసారి ఖర్చుల కోసం సామాగ్రికి కొంత డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. నెల తరువాత వారు పనిచేసిన వేతనానికి చెందిన డబ్బులు చేతికి లేదంటే వారు తీసిన బ్యాంకు ఖాతాలోకి తప్పనిసరిగా జమచేయాలి. నిబంధనలకు విరుద్దంగా జరుగుతున్న ఇటుకల బట్టీల వ్యాపారంపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకొవాల్సిన అవసరముంది. కాని ఇటుకల బట్టీల వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఇటుకల బట్టీ యాజమాన్యం ఆడిందే ఆట..పాడిందే పాటగా తయారైయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎమ్మిగనూరు పట్టణ శీవారులో నిబంధనలకు విరుద్దంగా ఉన్న ఇటుకల బట్టీలపై చర్యలు తీసుకొవాలని ప్రజలు కోరుతున్నారు.

**- రోడ్డు పక్కనే ఉన్న ఇటుక బట్టీలను తోలగించాలి: మహేంద్ర (పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి)**



ఎమ్మిగనూరు పట్టణ శీవారు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఇటుకల బట్టీలు రోడ్డు పక్కనే ఏర్పాటు చేసుకొవడంతో ఇటుకలను కాల్చేటప్పుడు వచ్చే పోగ, దుమ్ము వల్ల వాహనదారులు ప్రయాణించేటప్పుడు వారి కళ్లలో పడి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. పుట్టగొడుగుల్లా ఏర్పాటు చేసుకున్న ఇటుకల బట్టీల నందు కార్మికులకు ఏలాంటి మౌళిక వసతులు కల్పించకుండా వారితో వెట్టిచాకీరి చేయించుకుంటున్నారు. కార్మికుల పిల్లలను పాఠశాలలకు పంపకుండా చిన్న పిల్లలతో కూడ పనులు చేయించుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఇప్పటికైనా అధికారులు స ్పందించి రోడ్డు పక్కనే ఏర్పాటు చేసిన ఇటుకల బట్టీలను తోలగించాలి.

**-ఇట్టుకల బట్టీలను పరిశీలించి చర్యలు తీసుకుంటాం..తహాశీల్దార్ ఆంజినేయులు**

ఎమ్మిగనూరులో ఉన్నటువంటి ఇటుకల బట్టీలను పూర్తి స్థాయిలో పరిశీలించి అనుమతలు లేని వాటిపై చర్యలు తీసుకుంటాం. అదేవిధంగా బదిలీపై వెళ్లిన తహాశీల్దార్ గతంలో ఇటుకల బట్టీలకు నోటీసులు జారీ చేశారో, లేదో తెలుసుకొని ఇటుకల బట్టీలపై తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇటుకల బట్టీలను నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు.

# సీజనల్ వ్యాదులు సోకకుండా గోవులకు టీకాలు



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్25,ప్రభాతవార్త** శ్రీశైలందేవస్థానం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న గోసంరక్షణశాలలోని గోవులకు సీజనల్ వ్యాదులు సోకకుండా వ్యాది నిరోధక టీకాలను దేవస్థానం ఈఓ లవన్న ఆదేశాల మేరకు ఆదివారంనాడు టీకాలను వేశారు.ప్రస్తుత వాతవరణపరిస్థితులను బట్టి సాదరణంగా గోవులకు వచ్చే గో ంతు వాపు వ్యాది,జబ్బువాపు వ్యాదులు రాకుండా హచ్.ఎస్.బి.క్యూ టీకాలను 800 పైగా గొవులు,పెయ్యాదూడలు,కోడేదూడలకు 4 నెలల వయస్సు పైబడిన వాటికి వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోశాల పర్యవేక్షకులు బి.శ్రీనివాసులు,గుమాస్తా హనుమంతు తదితరులు పాల్గోన్నారు.

# రెండు రోజుల్లో రుతుపవనాలు

**(మొదటి పేజీ తరువాయి ) :** నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకుతాయని వెల్లడించింది. రుతుపవనాల కదలికలకు అనుకూల వాతావరణం నెలకొని ఉందని పేర్కొంది. అరేబియా సముద్రం ఆగ్నేయ ప్రాంతం, లక్షద్వీప్, కేరళ తీరంలోని అనేక ప్రాంతాల్లో దట్టమైన మేఘాలు అలముకున్నాయని, పశ్చిమం నుంచి ఈదురుగాలులు వీస్తోన్నాయని వివరించింది. అలాగే- అరేబియా సముద్రం దక్షిణం వైపు నుంచి పడమటి దిశగా గాలులు వీయడం, ట్రోపోస్పిరిక్ స్థాయి వరకు పశ్చిమ వైపు నుంచి గాలులు వీస్తోండటం వల్ల నైరుతి రుతుపవనాలు పురోగమించడానికి దోహదం చేస్తోన్నాయిన వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ 48 గంటల వ్యవధిలో అరేబియా సముద్రం ఆగ్నేయ ప్రాంతంతో పాటు లక్షద్వీప్, కేరళ తీరంలో మేఘాలు మరింత దట్టంగా అలముకునే అవకాశం లేకపోలేదని తెలిపింది. తీరాన్ని తాకిన కొద్ది రోజుల్లోనే మిగిలిన రాష్ట్రాలకు విస్తరిస్తాయని పేర్కొంది. తీర ప్రాంత జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు సైతం పడుతున్నాయి. ఈ నెల 9వ తేదీ నుంచి వర్షాల తీవ్రత పెరుగుతుందని అంచనా వేసింది.

# ఘోర రోడ్డు ప్రమాదం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మత్తయ్య (33) (కొత్తపేట),బోయ బలదూర్ మల్లయ్య (34) (ఎబ్బటం),బోయ వీరేష్ (41) ( ఆలూరు మండలం కురుకుంద గ్రామం)లు అక్కడికక్కడే మృతి చెందారు. ఇదే వాహనంలో ప్రయాణం చేస్తున్న మరో 11 మందికి గాయాలకు గురయ్యారు. నీలకంఠ నాయక్ (నెరినిక్‌తాండ),బోయ అంపయ్య (కొత్తపేట),బోయ రంగయ్య (కొత్తపేట),బోయ ఈరన్న (కొత్తపేట),బోయ రాముడు (కొత్తపేట),బోయ వీరేష్ (హరికెర),బోయ బుడ్డప్ప (కొత్తపేట),బోయ మహేష్ (కురుకుంద),ఎ.వీరేష్ (కురుకుంద),గాది లింగన్న (కొత్తపేట) గ్రామానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. మరో మూడు గంటల్లో తెలంగాణకు చేరుకుంటామని అనుకున్న వారి జీవితాలు తెల్లవారే సమయానికి వారందరిని మృత్యూ రూపంలో వచ్చిన ఐచర్ వాహనం ఢీకొట్టడంతో ముగ్గురు తిరిగి రాని లోకానికి తీసుకెళ్లింది. రెండు వాహనాలు ఢీ కొట్టుకోవడంతో రహదారికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. రెండు వాహనాలు ప్రమాదానికి గురి కావడంతో రోడ్డు మార్గాన వెళ్లే ఇతర వాహనాలకు దాదాపు రెండు గంటల పాటు రాక పోకలు నిల్చి పోయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు ఎస్.ఐ శ్రీనివాసులుతో పాటు సిబ్బంది హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్ి్థతిని సమీక్షించారు. అనంతరం క్షత గ్రాతులను వెంటనే 108 వాహనాలలో చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వారిని పోస్టు మార్టం నిమి ృత్తం కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కోడుమూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

**రోదించిన బంధువులు :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారు,గాయాలకు గురి అయిన వారి బంధువులంతా ఆదివారం ఉదయం కోడుమూరు ఆసుపత్రికి చేరుకొని మృతి చెందిన వారి దగ్గర కన్నీరు మున్నీరు అయ్యారు. పొట్టకూటి కోసం వెళ్లి తమ వారంతా ప్రమాదానికి గురయ్యారని వారి రోదనలు ఆసుపత్రి ప్రాంగణం అంతా మారు మ్రోగాయి.

# విద్యుత్ తీగలు తెగి పడి చింత చెట్టుకి మంటలు

**గూడూరు, జులై 25 , ప్రభాతవార్త :** కోడుమూరు , గూడూరు రహదారుల పక్కన ఆదివారం విద్యుత్ తీగలు చెట్టుపైకి తెగి పడడంతో చింత చెట్టుకు మంటలు వ్యాపించాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు,ట్రాన్స్ కో అధికారులు అంతా చెట్టు దగ్గరకు వచ్చి కాలుతున్న చెట్టును పరిశీలించారు. వెంటనే మంటలను ఆర్పేందుకు అగ్ని మాపక కేంద్రం అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు సంఘటనా స్థలానికి చేరుకొన్న అగ్నిమాపక అధికారులు కాలుతున్న చెట్టును నీటితో చల్లార్చేందుకు ప్రయత్నం చేశారు. దాదాపు 50 సంవత్సరాల నుంచి ఈ మార్గాన ఉన్న చెట్టు ఈ మార్గాన వెళ్లే రైతులుకు, పాదాచాదారులకు నీడను ఇచ్చేది. మండుతున్న ఎండలకు ఈ మార్గాన వెళ్లే పాదాచారులకు నీడ నిచ్చే చెట్టు కాలి పోయిందని స్థానికులు అంటున్నారు. ఇంత చరిత్ర ఉన్న చింత చెట్టుకు విద్యుత్ తీగలు తెగి పడి చెట్టుకు మంటలు వ్యాపించడంతో చెట్టు అంతా కాలి పోయింది. నేడు చెట్టు మంటల వల్ల కాలి పోవడంతో ఈ మార్గాన వెళ్లే వారికి ఇక నీడ కరువైందని స్థానికులు చెప్పుకుంటున్నారు.



# ప్రభుత్వ పార్య పుస్తకాలు అమ్ముకున్న ఎం.ఇ.ఓ. చర్యలు తీసుకోవాలి

**ఆత్మకూరు, జూన్ 25, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠ ్య పుస్తకాలను అమ్ముకుంటున్న మండల విద్యాశాఖ అధికారి జానకిరముడు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని బీసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పాలుకుట్ల రమణ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రధాన్యత ఇస్తున్న దానిని పర్యవేక్షించాల్సిన అధికారి అక్రమాలకు పాల్పడడం సిగ్గుచేటని దీనిపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యదులు చేసిన పట్టించుకోలేదని ఇప్పటికైన స్పందించి వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంభంధించి ఇంకా 30 శాతం పాఠ్య పుస్తకాలు రాలేదని, కొన్ని ఈ విద్యా సంవత్సరానికి సంభంధించి పాత పుస్తకాలు పంచుతున్నారని తెలిపారు. ఎం.ఇ.ఓ.పై వెంటనే జిల్లా కలెక్టర్ మరియు డిఈఓ విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో భారీ ఎత్తున ఆంధోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.



# మామ పై అల్లుడు దాడి

– కేసు నమోదు

**బేతంచెర్ల, జూన్25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొమ్మురుకొట్టాలకు చెందిన అరుణ్ అనే వ్యక్తి తన మామ బాలన్న పై దాడి చేసి గాయపరిచాడని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ శివశంకర్ నాయక్ ఆదివారం తెలిపారు.వివరాల మేరకు డోన్ మండలం ధర్మవరానికి చెందిన బాలన్న కొమ్మురుకొట్టాలకు చెందిన అరుణ్‌కు కుమార్తె రేణుకను ఇచ్చి వివాహం చేశాడు.అల్లుడు,బిడ్డ మధ్య వచ్చిన వివాదాన్ని సర్ది చెప్పేందుకు రాగా తన పై దాడి చేశాడని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కొలనుభారతి క్షేత్రంలో భక్తుల రద్దీ

**కొత్తపల్లి, జూన్25, ప్రభాతవార్త ;** కొలనుభారతి క్షేత్రంలో ఆదివారం సెలవుదినం కావడంతో భక్తులు దూరప్రాంతలనుంచి వచ్చి కోలను భారతి అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించు కున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారికి అభిషేకము, కుంకు మార్చనలు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న సప్తశివాలయలను దర్శించుకోని చిన్నారులకు వారి తల్లి దండ్రులు అక్షరాభ్యాసాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గోన్నారు..



# శ్రీమఠంలో భక్తుల రద్దీ

– ఆశ్రయం కల్పించిన శ్రీమఠం అధికారులు



**మంత్రాలయం, జూన్ 25, ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో రెండు రోజులుగా భక్తుల రద్దీ కొనసాగుతోంది.శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి భక్తులు వేల సంఖ్యలో విచ్చేస్తున్నారు.అధిక సంఖ్యలో భక్తుల రావడంతో శ్రీమఠంపరిసరాలు భక్తులతో నిండిపోయాయి.శ్రీమఠంలోని క్యూలైన్‌లు,పరిమళ ప్రసాద కౌంటర్లు,తుంగభద్ర నదీ పరిసరాలు,అన్నపూర్ణ భోజనశాల,వసతి గృహాలు భక్తులతో కిటకిటలాడాయి.అధిక సంఖ్యలో భక్తులు రావడంతో భక్తులకు వసతి కష్టమయ్యింది.మంత్రాలయంలోని వసతి గృహాలు అన్ని పూర్తిస్థాయిలో నిండిపోయాయి.భక్తుల వసతి కష్టాలను గుర్తించిన శ్రీమఠం యాజమాన్యం రాత్రి సమయంలో భక్తులకు వసతి సౌకర్యం కల్పించింది.టిటిడి కళ్యాణ మండపం,అన్నపూర్ణ భోజన శాలలో భక్తులకు వసతి సౌకర్యం కల్పించారు.శ్రీమఠం యాజమాన్యం వసతి సౌకర్యం కల్పించడంతో భక్తులు హర్ ్షం వ్యక్తం చేశారు.

# లద్దగిరి జడ్పీపాఠశాలల్లో పూర్వ విద్యార్ధుల అపూర్వ కళయిక

– గురువులకు ఘనంగా సన్మానం



**కోడుమూరు, జులై 25 ,ప్రభాతవార్త:** కోడుమూరు మండలం లద్దగిరి జడ్పీ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలల్లో పూర్వ విద్యార్థులు కలిసారు. రెండున్నర దశాబ్ద కాలం తరువాత మళ్లీ పాఠశాలలో ్ల అప్పటి చదువులు చెప్పిన ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులు, చదువులు సాగించిన విద్యార్థినీ,విద్యార్థులు అంతా కలిసి ఆత్మీయ సమ్మేళనం చేసుకున్నారు. ఈ కలయికలో గంట సేపు ఒకొరి నొకరు పలకరించుకొని ఆనాటి తీపి గుర్తులను నెమరేసూ కుంటూ ప్రస్తుతం ఎవ్వరు ఎక్కడెక్కడ ఉంటున్నారు.., వారి హోదాలు,వారి జీవన సైలీ, వారికి కలిగిన సంతానల గురించి వారి చదువులను గురించి పలకరింపులు చేసుకుంటూ అందరి నోటా నవ్వులతో పులకించాయి. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు ఎంతో సరదాగా ఆనందోత్సా వాలను జరుపుకున్నారు. అదే విధంగా ఆనాటి గురువులు విద్యార్థులకు మధ్య సాగిన రోజులు గురించి ఒక్కొక్కటిగా చెప్పుకుంటూ కార్యాక్రమాన్ని ఆనందంగా గడుపుకున్నారు.

**గురువులకు సన్మానం :** ఆనాటి పూర్వ విద్యార్థులకు చదువులు చెప్పిన గురువులకు ఘనంగా సన్మానించారు. వీరిలోవీరేశప్ప, బాబయ్య, శాంతమూర్తి, నాగార్జునయాదవ్, గిడ్డమూర్తి, సాయి, లీల, సుభాషిణి, హాస్టల్ వార్డెన్లు క్రిష్ణారెడ్డి, రాముడులను పూర్వ విద్యార్థులు ఘనంగా శాలువ కప్పి పూలమాలలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోరంట్ల,మధు,నాగసుంకన్న, మౌలాలి,వెంకటేష్,ఆదీశ్వరయ్య, రమణయ్య,చిన్నలింగన్న,గజేంద్ర,రుద్రయ్య,తిప్పన్న,బసవరాజు,లింగేశ్వరయ్య,నరేష్,రామాంజినేయులు,అల్లినగర ం మహేశ్వరమ్మ,మధులీల,రాజేశ్వరీ,మహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

**మృతి చెందిన పూర్వ విద్యార్థికి ఆర్థిక సహాయం :** ఈ కార్యక్రమంలో ఇదే బ్యాచ్‌కి చెందిన అనుగొండ గ్రామానికి చెందిన మల్లికార్జున మృతి చెందాడు. ఆ కుటుంబానికి పూర్వ తోటి విద్యార్థులు అప్పన హస్తం అందించారు. కుటుంబానికి రూ.30,000లను అందించి వారి స్నేహాన్ని చాటుకున్నారు.

# మహాధర్నాను జయప్రదం చేయండి



**బేతంచెర్ల, జూన్25, ప్రభాతవార్త:** రైతుల సమస్యల పరిష్కారంకై ఈనెల 30వ తేదిన విజయవాడలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి.సుబ్బరాయుడు పిలుపునిచ్చారు.ఆదివారం మండల పరిధిలోని సీతారామాపురం గ్రామంలో సంఘం మండల అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు స్థానిక రైతులతో కలిసి మహాధర్నా పోస్టర్లను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలను గాలికి వదిలేశాయని కేవలం ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం ఆ తరువాత వాటిని పట్టించుకున్న పాపానపోలేదన్నారు.రైతుల సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులందరూ ఐక్యమై ధర్నాలు,ఉద్యమాలకు కదలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం సహాయ కార్యదర్శి సర్వోత్తమరెడ్డి,మహేష్,సీతారామాపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.

# లైఫ్ రక్త సహాయక బృందం అధ్యక్షుడు ఆకస్మిక మృతి

– పలువురు దిగ్భ్రాంతి



**బేతంచెర్ల, జూన్25, ప్రభాతవార్త:** పట్టణంలో ఎంతో మందికి రక్తదానం చేస్తూ సేవలు అందిస్తున్న లైఫ్ రక్తసహాయక బృందం అధ్యక్షులు కైప ప్రతాప్‌రెడ్డి(42)ఆదివారం ఆకస్మికంగా మృతి చెందడంతో పట్టణంలోని పలువురు ప్రముఖులు,ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ప్రతాప్‌రెడ్డి లైఫ్ ద్వారా ఎంతో మందికి తనవంతు సేవ చేస్తూ 68సార్లు రక్తదానం చేసి ప్రాణపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం చేయడం జరిగింది.ఆదివారం ఉదయాన్నే ఆకస్మికంగా అనారోగ్యానికి గురై మృతి చెందాడు.దీంతో కుటుంబ సభ్యులతోపాటు లైఫ్ రక్తసహాయక బృందం సభ్యులు,మృతిని సన్నిహితులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.ప్రతాప్‌రెడ్డి నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసేందుకు ముందుకురావడంతో కర్నూలు ఐబ్యాంకు టెక్నిషియన్లు ఆయన నేత్రాలను సేకరించడం జరిగింది.నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,బుగ్గన ప్రసన్న లక్ష్మి,వైసీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి,జయరామిరెడ్డి,పలువురు పట్టణ ప్రముఖులు ప్రతాప్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మృతునికి భార్యతోపాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.

# శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలంప్రాజెక్టు, జూన్25, ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు శ్రీ లక్ష్మి నరసింహస్వామి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములోఆనంద నర్తన గణపతి,బ్రహ్మాజలి,శివహోమం, తదితర గీతాలకు టి.సమన్వి,కె.సన్నిది,వర్షణి,హరిణి,ప్రణవసాయి,కావ్యశ్రీ తదితరులు నృత్యప్రదర్శన చేసారు.ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయనృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# ప్రయివేట్ విద్యాసంస్థలకు తొత్తులుగా మారిన విద్యాధికారులను సస్పెండ్ చేయాలి



**ఆదోనిలీగల్, జూన్25, ప్రభాతవార్త ;** కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలకు తొత్తులుగా మారిన విద్యాధికారులను సస్పెండ్ చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అఖండ, డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక భీమాస్ సర్కిల్ వద్ద విద్యాధికారుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి అద్దె భవనాల్లో తరగతులు నిర్వహిస్తూ ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల రశీదులను నోటీసు బోర్డులో వేయకుండా పేద విద్యార్థులు ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చేరాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వేలకు వేలు ఫీజుల బారి నుంచి విద్యార్థులను కాపాడాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ నిరసనలో నాయకులు రసూల్, మహేష్, హరి, చిన్నా, సునీల్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యన్నదాన వితరణ పథకంకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్25, ప్రభాతవార్త** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణకు హైదరబాద్ వాస్తవ్యులు వేముల మహేష్ కుటుంబ సభ్యులు రూ.1,00,005/-ల విరాళమును దేవస్థానం పర్యవేక్షకురాలు దేవికకు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు.తదుపరి దాతలను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతలకు అందజేసారు.



# ఎన్నికల అధికారులు నిష్పక్షపాతంగా ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించాలి

**నందికొట్కూరు, జూన్ 25, ప్రభాతవార్త:** ఎన్నికల అధికారులు నిష్పక్షపాతంగా ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో గౌరు వెంకటరెడ్డి, మాండ్ర శివానందరెడ్డి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇన్‌చార్జీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరయిన అబ్జర్వర్ దేవెల్ల మురళీ, నందికొట్కూరు టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి మాట్లాడుతు రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతున్నదని, ఈ ఆరాచకపాలనకు చరమగీతం పాడాలని ప్రజలకు అండగా నిలవాలని తెలుగుదేశం పార్టీ బస్సు యాత్ర కొనసాగుతుందని, ఈ యాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి దుర్మార్గపు పాలన గురించి ప్రజలకు వివరిస్తూ టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్దిని మరియు రాబోవు కాలంలో తెలుగుదేశం పార్టీ చేయనున్న అభివృద్ధి కార్యక్రమాలు, మినీ మేనిఫెస్టోను ప్రజలకు తెలియజేస్తామన్నారు.



భవిషత్తుకు టిడిపి గ్యారంటీ అని భరోసా ఇస్తు ఈ రాక్షస పాలనకు అంతం పలికే విధంగా ఎప్పటికప్పుడు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు అండగా నిలవాలని క్లస్టర్లు, కన్వీనర్లు సిద్దంగా ఉండాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న ధుర్మార్గపు చర్యలను పసిగడుతు ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమాన్ని మరియు మ్యాపింగ్ కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని, ఏకొద్దిపాటి నిర్లక్ష్యం వహించిన జగన్ ప్రభుత్వం ఫేక్ ఓట్లను నమోదు చేసి ఓటరు జాబితాలో ఎక్కించే ప్రయత్నం చేస్తుందన్నారు. అందుకు ఉదాహారణ నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి 1-157-133 అనే ఇంటిలో దాదావు 103 ఓట్లను ఎక్కించడం జరిగిందని, వీటిని ఎన్నికల అధికారులు తొలగించకుండా వెరిఫికేషన్ పూర్తి అయిందని నివేదికు పంపడం ధుర్మార్గమైన చర్య అని, ఇలాంటి ఫేక్ ఓట్లలను మనం గుర్తించి ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్ళే విధంగా చేయాలని, అదే విధంగా ఊర్లలో లేనటువంటి వాళ్ళవి ఆ ఊరికి సంభంధం లేనటువంటి వారి ఓట్లను వైకాపా ప్రభుత్వం ఎక్కించి ఎన్నికలకు సిద్దం అవుతున్నదని కాబట్టి మనం దొంగ ఓట్లను ఏరివేసే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన వారు స్పంధించక పోతే ఆ అధికారులపైన కూడా ఎలక్షన్ కమీషన్‌కు ఫిర్యాదు చేయడానికి తెలుగుదేశం పార్టీ వెనుకాడదని మనకు పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో క్లస్టర్ల ఇన్‌చార్జీలు లింగస్వామిగౌడ్, ముర్తుజావలి, మహేశ్వర్‌రెడ్డి, హారినాథ్‌రెడ్డి, చంద్రశేఖర్, సుభాన్, రమణారెడ్డి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## 'పెండిగ్ చలానలపై ప్రత్యేక దృష్టి -ఎస్ఐ రమేష్‌రెడ్డి'

**కొలిమిగుండ్ల, జూన్ 25, ప్రభాతవార్త :** వాహనాల పెండిగ్ చలానాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కొలిమిగుండ్ల ఎస్ రమేష్‌రెడ్డి పెర్కొన్నారు. ఆదివారం ఆయన మాటా ్లడుతూ జిల్లా పోలీసు ఉన్నతాధికారుల అదేశాలమేరకు పెండిగ్ చలానాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, 493పాత చలానాలను మీసేవా ద్వారా వాహనదారులతో చెల్లింపులు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మొత్తం రూ.1,03,158 మొత్తాన్ని మీసేవ ద్వారా జమ చేయించినట్లు తెలిపారు. వాహన దారులందరూమీ వాహనాలపై పెండింగ్‌లో వున్న చలానాలను పరిశీలించుకొని, మీసేవ ద్వారా చెల్లించాలని అన్నారు. పోలీసులు వాహనాలను నిలిపి వేసేవరకు పరిస్థితి తెచ్చుకోకుండా త్వరితగతిన పెండిగ్ చలానాలను చెల్లించాలని ఎస్ఐ రమేష్‌రెడ్డి వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.



## మాలమల్లేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**హొళగుంద, జూన్ 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు మల్లప్ప స్వామి, మహేష్ స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళారతినిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. బళ్లారికి చెందిన మహిళా భక్తురాలు ప్రతి మెట్టుకు బండారు, కుంకుమ అంటిస్తూ గిరిపైకి మోకాళ్లపై ఎక్కారు. భక్తుడు సాష్టాంగ నమస్కారం చేస్తూ గిరిపైకి ఎక్కాడు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, సభ్యుల ఆద్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## బ్రతుకు తెరువు కోసం వెళ్తూ మృత్యు ఒడిలోకి..

**- శోకసంద్రంలో హెబ్బటం, కొత్తపేట గ్రామాలు**

**హొళగుంద, జూన్ 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని హెబ్బటం, కొత్తపేట గ్రామాలకు చెందిన వారు బ్రతుకుతెరువు కోసం తెలంగాణకు వెళుతూ మృత్యువాత పడడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు హెబ్బటం, కొత్తపేట గ్రామాలకు చెందిన బోయ మల్లయ్య(34), బోయ ముత్తయ్య(34) బతుకుతెరువు కోసం వెళ్తూ కోడుమూరు దగ్గర ఐచర్ లారీ, బొలేరో ఢీకొనడంతో మల్లయ్య, ముత్తయ్యలు అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. బలాదూర్ మల్లయ్యకు ముగ్గురు ఆడపిల్లలు, ఒక కుమారుడు, భార్య గంగమ్మ వున్నారు. బోయ ముత్తయ్యకు ఐదుమంది కుమార్తెలు, ఒక కుమారుడు, భార్య మహంకాళిలు వున్నారు. కుటుంబ పెద్దలు మృతిచెందడంతో భార్య, పిల్లలు అనాధలైనట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోని సహాయం అందించాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## తెలుగు,వెలుగు జాతీయ పురస్కారం అందుకున్న రాంపల్లి రాజు



**తుగ్గలి, జూన్ 25, ప్రభాతవార్త :** తెలుగు, వెలుగు జాతీయ పురస్కార అవార్డును రాంపల్లి గ్రామానికి చెందిన రాజు ఆదివారం గుంటూరు నగరంలో తెలుగు, వెలుగు సాహితీ సేవా సంస్థ చైర్మన్ రాజకుమార్, రాష్ట్ర అధ్యక్షులు గౌరీశంకరాచార్యులు ఆద్వర్యంలో నిర్వహించిన తెలుగు, వెలుగు కార్యక్రమంలో భాగంగా 2023తెలుగు, వెలుగు జాతీయ పురస్కారాన్ని అందచేసి ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ వివిధ కళారంగాలు అంతరించిపోకుండా కలలు, కళాకారులను ప్రోత్సహించాలన్నారు. చెక్కభజన సంఘం ఏర్పాటు చేసుకుని మారుమూల గ్రామీణ ప్రాంతాలలో చెక్కభజనలు చేస్తున్న తనను తెలుగు, వెలుగు సాహితి సేవా సంస్థ వారు గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే తెలుగు, వెలుగు సాహితి సేవా సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు, వెలుగు సాహితి సేవా సంస్థ బృందం మహేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఏపీలో మద్యనిషేధంను గాలికొదిలేసిన సీఎం జగన్



**నంద్యాల టెక్కె, జూన్ 25, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌ను మద్యనిషేధ రాష్ట్రంగా మారుస్తానన్న హామీని గాలికొదిలేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏపీని మద్యాంధ్రప్రదేశ్‌గా మారుస్తున్నారని అఖిల భారత విప్లవ మహిళా సంఘం (ఏఐఆర్‌డబ్ల్యూఓ) డివిజన్ కార్యదర్శి కృష్ణవేణి, సీపీఎం(ఎంఎల్) ఆర్ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ ఆరోపించారు. నంద్యాల పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం జగన్ తన పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన తర్వాత దశల వారీగా మద్యం నిషేధిస్తామని మహిళలకు హామీ ఇచ్చారని కాని నేడు నమ్మి ఓట్లు వేసిన మహిళలను వంచనకు గురి చేశారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదంటూ నూతన ఎక్సైజ్ విధానం అంటూ ప్రభుత్వమే షాపులను నిర్వహిస్తూ మద్య నియంత్రణకు తూట్లు పొడుస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 2019లో మద్య విమోచన ప్రచార కమిటీ చైర్మెన్‌ను నియమించడం తప్ప ఎలాంటి పురోగతి లేదని, ప్రభుత్వం ఆదాయం కోసం యూటర్న్ తీసుకుందని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా మద్యంతో వచ్చిన ఆదాయంతోనే పథకాలను అమలు చేస్తున్నారని కేవలం మద్యం ఆదాయంతోనే రాష్ట్ర ప్రభుత్వం నడిచే దుస్థితి ఏపీకి తప్ప దేశంలోని ఏరాష్ట్రానికి లేదన్నారు. బేవరేజ్ కార్పొరేషన్ ద్వారా 20 సంవత్సరాలకు ప్రభుత్వం రుణాలు తీసుకోవడాన్ని బట్టి చూస్తే రాష్ట్రంలో మద్యనిషేధం లేదని అర్థమవుతుందని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా కాకుండా మద్యరహిత రాష్ట్రంగా మార్చేందుకు అడుగులు వేయాలని వారు పేర్కొన్నారు.

## సిఎస్ఐ పాస్టర్ విలిమ్ సుజిత్‌బాబు సేవలు ఎనలేనివి



**ఆలూరు, జూన్ 25, ప్రభాతవార్త :** సిఎస్ఐ పాస్టర్ జోసెఫ్ విలిమ్ సుజిత్‌బాబు సేవలు ఎనలేనివని సిఎస్ఐ సంఘ కాపరి సత్యానంద, సిఎస్ఐ సంఘ పెద్దలు దేవపుత్ర, ఆశీర్వాదంలు అన్నారు. పాస్టర్ జోసెఫ్ విలిమ్ సుజిత్ బాబు ఆదోనికి ట్రాన్స్‌ఫర్ కావడంతో ఆదివారం మొలగవల్లి కొట్టాల సిఎస్ఐ సంఘం పెద్దలు పాస్టర్ జోసెఫ్ విలిమ్ సుజిత్‌బాబును శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జోసెఫ్ విలిమ్ సుజిత్‌బాబు మాట్లాడుతూ మొలగవల్లి కొట్టాలకు నాకు చాలా అనుబంధం ఏర్పడిందన్నారు. ఈ సంఘాన్ని వదిలిపెట్టి వెళ్లేందుకు నాకు చాలా భాదాగా ఉందని నేను ఇక్కడి నుంచి ఆదోనికి ట్రాన్స్‌ఫర్ అయ్యానని కానీ మిమ్మల్ని వదిలిపెట్టి వెళ్లడానికి చాలా భాదగా ఉందన్నారు. నా గురించి మీరు బాగా ప్రేయర్ చేయాలని నేను కూడా ప్రతిరోజు మీ కోసం మీ సంఘం కోసం మీ ఊరి కోసం మీ అందరి కోస ప్రేయర్ చేస్తూనే ఉంటానన్నారు. మీ గ్రామంలో ఎవ్వరు కూడా గొడవలకు వెళ్లకుండ ఐక్యమత్యంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఆర్ సురేష్, దాసప్ప, ఆంజనేయ, రాజు, ధర్మన్న, ఆనందు, మల్లేష్, రాయప్ప, తిక్కన్న, ఎస్ బెన్నీ, దేవదాసు పాల్గొన్నారు.

## మిడుతూరులో మెగా ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



**మిడుతూరు, జూన్25, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరులోని జెడ్పీ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ ఎండీ కాంతరెడ్డి సౌజన్యంతో విశ్వభారతి ఆస్పత్రిలో మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరానికి ప్రతి గ్రామం నుంచి తరలివచ్చిన వందలాది మంది ప్రజలు వైద్యసేవలు పొందారు. ముఖ్యంగా విశ్వభారత ఆస్పత్రి యాజమాన్యం మిడుతూరు మండలంలోని ప్రతి గ్రామానికి వాహన సౌకర్యం కల్పించడంతో అత్యధికంగా అత్యధిక సంఖ్యలో ప్రజలు వచ్చి వైద్యసేవలు పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ నికితన్ మాట్లాడుతూ ఇక్కడ చికిత్స పొందిన వారికి అవసరమైతే కర్నూలులోని విశ్వభారతి ఆస్పత్రిలో అవసరమైన చికిత్సలు అందజేస్తామన్నారు. వైద్యసేవలు అవసరమైతే వారి కోసం మిడుతూరు నుంచి కర్నూలుకు రెండు లేదా మూడు రోజులు బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. చాలావరకు డాక్టర్లు ఫీజులు, ఇతర ఖర్చులు లేకుండా వైద్య చికిత్సలు చేయడం జరుగుతుందని, కీళ్ల మార్పిడి డాక్టర్ల ఫీజు లేకుండా కేవలం కీళ్ల పరికరాల కోసం ఖర్చు బరాయిస్తే సరిపోతుందన్నారు. ప్రజలకు ఆర్థిక భారం లేకుండా వైద్య చికిత్సలు చేయడం జరుగుతుందని డాక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వ చిన్నమల్లారెడ్డి, దేవాలయ గాలిగోపురాభివృద్ధి కమిటీ చైర్మన్ బన్నూరు నాగిరెడ్డి, డాక్టర్లు సైఫుల్లా, షఫీ, గౌసియా, ఇసాక్, రహంతుల్లా, నగేష , వివిధ శాఖల వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం బోరు వేయించిన దాత

**గడివేముల, జూన్25, ప్రభాతవార్త ;** మండలంలోని శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయంలో భక్తుల తాగునీటి సౌకర్యార్థం నంద్యాల పట్టణానికి చెందిన డాక్టర్ భార్గవ వర్ధన్‌రెడ్డి ఆదివారంనాడు ఆలయ ప్రాంగణంలో బోరును వేయించారు. ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ భక్తుల కొరకు వేయించనిఇ మంచినీటి బోరు భక్తుల దాహార్థిని తీర్చేందుకు ఎంతో ఉపయోగపడుతుందని, పుష్కలంగా మంచినీరు పడ్డాయన్నారు. దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ సునీల్‌కుమార్‌రెడ్డి, అర్చకులు శ్యామ్‌సుందర్‌శర్మ, సిబ్బంది రమణ పాల్గొన్ననరు.



## దొంగ ఓట్లతో వైకాపా దగా

**ఆత్మకూరు, జూన్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దొంగ ఓట్లతో మరోసారి దగా చేసి గద్దెనెక్కాలని అధికార వై.ఎస్.ఆర్.సి.పి.ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని, తెలుగుదేశం పార్టీ శ్రీశైలం నియోజకవర్గం ఎన్నికల కో-ఆర్డీనేటర్ బన్నూరు రామలింగారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం పరిశీలకుడు దేవెల్ల మురళీ క్లస్టర్ ఇంచార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ప్రతి బూత్ కన్వీనర్, యూనిట్ ఇంచార్జీలను సమన్వయం చేసుకొని ప్రతి ఓటును వెరిఫికేషన్ చేయాలని సూచించారు. నియోజకవర్గం అభివృద్ది చెయ్యడం చేతకాని అధికార పార్టీ నేతలు దొంగ ఓట్లను కోకొల్లలుగా ఎక్కించి రాబోయే ఎన్నికల్లో లబ్ది పొందాలని జగన్ ప్రభుత్వం బావిస్తున్నదని, వారి ఆటలను సాగనివ్వమని వారు హెచ్చరించారు. ఆత్మకూరు పట్టణంలో నివాసం లేని గృహంలో 34 దొంగ ఓట్లను ఎక్కించుకున్న ఇది దొంగ ప్రభుత్వమని వారు విమర్శించారు. రాష్ట్రంలో టిడిపికి ఆధరణ భారీగా పెరిగిందని ఎన్నికలు ఎప్పుడు వచ్చిన గెలుపు చంద్రబాబునాయుడు, బుడ్డా రాజశేఖర్‌రెడ్డిలదేనని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వంగాల శివరామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, శాబుద్దీన్, మల్లేశవర్‌రెడ్డి, రాజారెడ్డి, వెన్నశ్రీధర్‌రెడ్డి, సుబ్బారాజు, రవీంద్రబాబు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత



**నంద్యాల విద్య, జూన్25, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వేధిస్తున్నదని ఎస్టీయు నాయకులు తెలిపారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఎస్టీయు జిల్లా అధ్యక్షులు అజాం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న మాట్లాడుతు ప్రభుత్వ నిభంధనల ప్రకారం విద్యార్థుళ సంఖ్య 21-60వరకు ఇద్దరు ఉపాధ్యాయులు, ఆపై ప్రతి 30 మందికి ఒకరు చొప్పున పెంచుతూ 150 మంది విద్యార్థులు ఉంటే అదనంగా పిఎస్‌హెచ్‌ఎం పోస్టు ఇవ్వాలి, కానీ ప్రస్తుత బదిలీలలో ప్రమోషన్ల పేరుతో ఉపాధ్యాయుల పోష్టులు రద్దుచేసి ఉన్న అరకొర పోష్టులను బ్లాక్ చేయడంతో ఒక్కొక్క జిల్లాలలో దాదాపు 1000 పోష్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. కనుక నేటి భావిభారత పౌరులకు కావలసింది సంక్షేమ పథకాలు కాదని, ప్రతి తరగతికి ఒక ఉపధ్యాయుని ద్వారా నాణ్యమైన విద్య అని ప్రభుత్వం గుర్తించాలి. బదిలీలలో అన్ని పోష్టులు చూపించక పోవడంతో చాలా మంది ఉపాధ్యాయులు సుదూర ప్రాంతాలకు వెళితే ఎంటిఎస్ వారికి మాత్రమే దగ్గరి స్థానాలను చూపించడం భాధాకరమన్నారు. అదే విధంగా జిల్లా అధ్యక్షులు ఆజాంబేగ్, ప్రధాన కార్యదర్శి మౌలాలి మాట్లాడుతు ప్రమోషన్ల కారణంగా ఉపాధ్యాయుల జూన్ నెల వేతనాలు ఆలస్యం కాకుండా అధికారులు తగు చర్యయలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రహీం, బలరాముడు, నాగమల్లేశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లికానుక అందజేత

**బనగానపల్లెరూరల్, జూన్25, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యనకండ్ల గ్రామంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డి ఆశీస్సులతో అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బీసీ మదనభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన బొల్లి సూర్యనాగయ్య కుమార్తె వివాహం సందర్భంగా పెళ్లికానుక ఆదివారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ మదనభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బీసీ దంపతుల సహాయ సహకారాలతో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడతానని ఆయన తెలిపారు.



## సాదాపురం గ్రామాన్ని దత్తత తీసుకున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్

**- గ్రామాల్లోని ప్రజలు రోగాలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**ఆదోనిటౌన్, జూన్25, ప్రభాతవార్త ;** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు గ్రామాలను దత్తత తీసుకునే విషయంలో భాగంగా మండలంలోని సాదాపురం గ్రామాన్ని దత్తత తీసుకుందని, ఆ సంస్థ సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసోసియేషన్ ముఖ్య ఉద్దేశ్యం ఏమిటి అంటే వ్యాధులు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, అలాగే వ్యాధులు వచ్చిన తర్వాత ఏ డాక్టర్‌ని సంప్రదించాలి, వ్యాధి నిర్ధారణ, అవగాహన సదస్సులు నిర్వహించడం తదితర వాటిపై అవగాహన కల్పిస్తామన్నారు. ఇందులో వర్షాకాలంలో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలవ్యాప్తి జరిగి మలేరియా, చికున్‌గున్యా, డెంగ్యూ జ్వరం, పైలేరియా, మెదడువాపు వ్యాధి తదితర వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మున్ముందు ఇంకా కొన్ని గ్రామాలను కూడా దత్తత తీసుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భావిస్తోందని చెప్పారు. అందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్లు క్రిష్ణమూర్తి, హరీష్, సెక్రటరీ కిరణ్కుఉమార్, గ్రామపెద్ద మురళీ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మిత్రులు

**దేవనకొండ, జూన్ 25, ప్రభాతవార్త :** 1994-95బ్యాచ్ పదవ తరగతికి చెందిన విద్యార్థి పి పురుషోత్తం గత నెల క్రితం గుండెపోటుతో మరణి ంచడం జరిగింది. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో 1994-95 బ్యాచ్ పదవ తరగతి తోటి మిత్రులు విజయ్‌భాస్కర్ గౌడ్, శేషాద్రి, నాగరాజు, రాజగోపాల్‌గౌడ్, పుల్లయ్య, కాంతయ్య, భాస్కర్ తదితరులు ఆ కుటుంబానికి ఆదివారం రూ.1లక్ష ఆర్థిక సహాయంగా అందచేశారు. అలాగే మృతిచెందిన తమ మిత్రుడు పురుషోత్తం కుటుంబానికి 1994-95బ్యాచ్ అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఆర్థిక సహాయం అందచేయడంతో కుటుంబ సభ్యులు ఆ బ్యాచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రమాదంలో గాయపడిన నరసింహయాదవ్ రూ.30వేలు ఆర్థిక సాహయం అందజేత

**గోనెగండ్ల జూన్ 25 ప్రభాతవార్త :** గోనెగండ్ల మండల పరిధిలోని అలువాల గ్రామానికి చెందిన నరసింహయాదవ్ గత పదిరోజుల క్రితం హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో గాయపడాడు. గాయపడిన నరసింహయాదవ్‌కు గోనెగండ్ల బీజేపీ నాయకులు గద్వాల రవి నాయుడు ఆధ్వర్యంలో రూ.30వేలు ఆర్థిక సాహయం ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా గద్వాల రవి నాయుడు మాట్లాడుతూ అలువాల గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త ఆయిన నరసింహయాదవ్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని నరసింహను పరామర్శించి ఆయనకు మేము ఉన్నము అని ధైర్యం ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు మహేష్, మునిగౌడ్, బజారి, శంకర్, మల్లి, సురేష్, వెంకటేష్‌రెడ్డి, ఉరుకుందు, రాముడు, ఈరన్న పాల్గొన్నారు.



## జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీలలో రాణిస్తున్న రూపిణి

**పగిడ్యాల, జూన్ 25, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న ఎల్లమ్మ అలయపూజారి కె.రాఘవి, శ్రీనువాసులు కూతురు కె.రూపిణి జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీలలో పాల్గొని బంగారు పతకం సాధించారు. రూపిణి నందికొట్కూరు సెంటిమేరీస్ హైస్కూల్‌లో 7వతరగతి చదువుతుంది. జాతీయ పక్షి నెమలి చిత్రం వేసి జాతీయస్థాయి పోటీలలో బంగారు పతకం సాధించి అందరి మన్నలు చూరగొన్నారు. అదేవిధంగా పాఠశాల కరస్పాండెంట్ వి.జె. కెన్నెడి, డైరెక్టర్ యం.నిర్మలా కెన్నెడి రూపిణిని ప్రసంశించారు. శ్రీను అర్ట్ అకాడమి డైరెక్టర్ ప్రముఖ జాతీయ చిత్రకారుడు శ్రీను తర్ఫీదు ఇస్తున్నారు. అయన సారథ్యంలోజాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీలలో రూపిణి పాల్గొని బంగారు పతకం సాధించారు. రూపిణిలో మంచి ప్రతిభతోపాటు నిశితదృష్టిసామాజిక స్పృహ వుందని ప్రముఖ చిత్రకారుడు శ్రీను తెలిపారు. ఇంటిదగ్గర విరామసమయంలో చదువుకు ఎంత ప్రాధాన్యత ఇస్తుందో చిత్రాలు వేయసేందుకు ఎక్కువ సమయం వెచ్చిస్తుందనీ, రూపిణి తల్లి రాఘవి తెలిపారు. చిన్నారి చిత్రకారిణి రూపిణి నూలువస్త్రాలతో పూలదండలు తయారు చేయడం, కాగితంతో రకరకాల రంగుల పూలు, అకర్షణీయమైన వస్తువులను తయారు చేస్తూ చిత్రలేఖనం పోటీలలో ప్రతిభను కనబరుస్తూ రాణించడం అభినందనీయం.



## వైసీపీ నాయకుడిని పరామర్శించిన ఎంపిపి

**చాగలమర్రి, జూన్ 25, ప్రభాత వార్త:** చాగలమర్రి పట్టణంలోని 3వ ఎంపిటిసి వెంకటలక్ష్మి భర్త, వైసీపీ నాయకుడు ఎల్లంపల్లె రవికిరణ్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. హైదరాబాద్‌లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న ఎంపిపి వీరభద్రుడు ఆదివారం చాగలమర్రి పట్టణంలోని ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తోడేళ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య, నాగేంద్ర కుమార్, బచ్చు సుబ్రహ్మణ్యం, ఐడియా బాబు, రంగయ్య, జాలయ్య తదితరులు ఉన్నారు.



## విద్యుత్ చార్జీల పెంపుదలను విరమించుకోవాలి

**ఆలూరు, జూన్ 25, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల పెంపుదలను విరమించుకోవాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు అన్నారు. ఆదివారం స్థానిక జ్యోతిబసు భవనంలో సిపిఎం పార్టీ ఆద్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు రెండోరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. వేసవి మండిపోతూ విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతుంటే, ఈ నెల విద్యుత్ బిల్లులు చూడగానే ప్రజలకు కరెంటు షాక్ కొట్టినట్లయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలకు షాక్ ఇస్తున్నాయన్నారు. కరెంటుకు బిల్లులే కాకుండ, ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్‌చార్జీలు, విద్యుత్ సుంకం, సర్దుబాటు చార్జీలు ఇలా రకరకాల పేర్లు పెట్టి జనాన్ని పీల్చి పిప్పి చేస్తున్నాయని మండిపడ్డారు. కావున సర్దుబాటు చార్జీల విధానం రద్దు చేసి ట్రూఆఫ్ చార్జీల వసూళ్ల నిలిపి వేయాలని సిపిఎం ఆద్వర్యంలో జరుగు పోరాటాలలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కెపి నారాయణస్వామి, కృష్ణ, వెంకటేశ్వర్లు, షాకీర్, శేఖున్ బి తదితరులు పాల్గొన్నారు.



# ఈకెవైసి ఉంటేనే కిసాన్..!

- వేలిముద్ర పడితే కిసాన్ నగదు
- సచివాలయాల్లో ఈకెవైసి ప్రక్రియ
- ఈ నెల 30వరకు అవకాశం



**హాలహర్వి, జూన్ 25, ప్రభాతవార్త :** ప్రకృతి వైపరీత్యాలు, పెట్టుబడిదారుల ప్రభావంతో సాగు వ్యయం పెరిగి ఆరుగాలం శ్రమించే అన్నదాతకు నష్టాలే మిగులుతున్నాయి. కానీ నేలతల్లిని నమ్ముకున్న రైతు పదిమందికి పట్టెడన్నం అందించడం కోసం శ్రమిస్తున్నాడు. ఈ క్రమంలో రైతులకు చేయూతనిచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా పేరుతో కేంద్రప్రభుత్వం పిఎం కిసాన్ పేరుతో రైతులకు నగదును అందిస్తున్నాయి. అయితే ఈకెవైసి చేసుకుని రైతులకు పిఎం కిసాన్ నగదు జమకావడం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈకెవైసి చేయించుకునేందుకు ప్రభుత్వం ఈ నెలాఖరి వరకు అవకాశం కల్పించింది. రైతులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కేంద్రప్రభుత్వం ఈకెవైసి తప్పనిసరి చేసింది. వేలిముద్ర వేసి ఉంటేనే పిఎం కిసాన్ నగదు జమకు శ్రీకారం చుట్టింది. నగదు జమలో పారదర్శకత పాటించడంతో పాటు ఈకెవైసి చేసుకునేందుకు రైతులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఈ నెల 30వ తేదీ వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు.

**మూడు విడతలుగా నగదు జమ :** ప్రతి ఏటా జనవరి, మే, అక్టోబరు మాసాల్లో కేంద్రప్రభుత్వం కిసాన్ డబ్బు మూడు విడతలుగా రూ. 2వేలు చొప్పున మొత్తం రూ. 6వేలు పెట్టుబడి సాయాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలో జమచేయడం జరుగుతుంది. అయితే ప్రతి రైతు బ్యాంకు ఖాతాలకు ఈకెవైసి చేయించుకోవాలని నిబంధనను కఠినం చేసింది. దీంతో చాలామంది రైతులు పిఎం కిసాన్ నగదు పొందలేకపోతున్నారు. ఈక్రమంలో ఈ నెలాఖరి లోపు ఈకెవైసి చేసుకోవాలని వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

**ఈకెవైసి ఇలా :** ముందుగా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. పిఎంకిసాన్. జిఓవి. ఇన్ వెబ్‌సైట్‌లో లాగిన్ అయి ఈకెవైసి మొబైల్ ఫోన్ ద్వారానే చేసుకునే అవకాశం ఉంది. అయితే సంబంధిత ఆధార్ నంబర్‌కు ఫోన్ నంబర్ అనుసంధానమై ఉండాలి. అప్పుడు వెబ్‌సైట్‌లో ఆధార్ నంబర్ నమోదు చేసిన తర్వాత మొబైల్ ఓటిపి వస్తుంది. ఆ ఓటిపిని నమోదు చేస్తే ఈకెవైసి పూర్తయినట్లు మొబైల్‌కు మెసేజ్ వస్తుంది. దీంతో పాటు మీసేవా కేంద్రాల్లో కానీ, కామన్ సర్వీస్ సెంటర్(సిఎస్‌సి)లలో ఈకెవైసి చేసుకోవచ్చు. సచివాలయాల్లో కూడా ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఆలూరు నియోజకవర్గంలో ఆరు మండలాలు ఉన్నాయి. ఆలూరు, హాలహర్వి, చిప్పగిరి, దేవనకొండ, ఆస్పరి, హొళగుంద మండలాలు ఉన్నాయి. 1.25లక్షల మంది రైతులు కిసాన్ లబ్ధిదారులు ఉన్నారు. అందులో 25వేల మంది రైతులు ఈకెవైసి చేయించుకున్నారు. మిగతా 57వేల మంది రైతులు ఈకెవైసి చేసుకోవాల్సి ఉందని అధికారులు తెలిపారు.



**ప్రతిరైతు ఈకెవైసి చేసుకోవాలి :** ఏఓ శివశంకర్ మండలంలోని రైతులు ఈ నెల 30వతేదీలోపు బ్యాంకు ఖాతా నంబర్లకు ఈకెవైసి చేసుకోవాలి. ఈకెవైసి చేసుకున్న రైతులకు మాత్రమే పిఎం కిసాన్ డబ్బులు వస్తాయి. రైతులు ఆయా గ్రామాల్లోని సచివాల యాల్లో, మీసేవా కేంద్రాలకు వెళ్లి ఈకెవైసి చేసుకోవాలి. ఆయా గ్రామాల అగ్రికల్చర్ అసిస్టెంట్లు కూడా ఈకెవైసిపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేశాం.

## లోపించిన పారిశుద్ధ్యం.. ఇబ్బందులు పడుతున్న ప్రజలు..!



**హాలహర్వి, జూన్ 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బల్లూరు గ్రామంలో పారిశుద్ధ్య లోపం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా రోడ్లపై మురికి నీరు ప్రవహిస్తుండడంతో రోడ్లన్నీ బురదమయంగా ఉన్నాయి. రోడ్లపై తిరగాలన్నా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మురికినీరు రోడ్డుపైనే నిల్వ ఉంటున్నాయని ప్రజలు వాపోతున్నారు. పారిశుద్ధ్య లోపం వల్ల దోమలు వ్యాప్తి చెంది విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పారిశుద్ధ్య లోపం వల్ల రాత్రి పూట విపరీతమైన దోమలతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో సిసిరోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని పలుమార్లు అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు దాదాపు 14నెలల నుంచి జీతాలు ఇవ్వకపోవడంతో కార్మికులు విధులకు రావడం లేదని వాపోయారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి ఏర్పడింది. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు అందకపోవడంతోనే విధులకు హాజరు కాకపోవడంతో ఏ గ్రామంలో చూసినా పారిశుద్ధ్యం లోపించి డ్రైనేజీ కాలువలు నిండిపోవడంతో మురికినీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి. సంబంధిత అధికారులు, సర్పంచ్‌లు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ప్రజలు అధికారులు, సర్పంచ్‌లను అడిగితే ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం లేదని అధికారులు, సర్పంచ్‌లు చేతులెత్తేస్తున్నారు. ఇక తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రౌడీషీటర్లపై పీడీ యాక్టు నమోదు చేయండి

- పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తు వేగవంతం చేయండి
- వీడియో కాన్ఫరెన్స్‌లో కర్నూలు రేంజ్ డీఐజీ సెంథిల్‌కుమార్



**నంద్యాల క్రైం, జూన్ 25, ప్రభాతవార్త:** రౌడీషీటర్లపై అవసరమైతే కఠిన చర్యలు తీసుకుని పీడీ యాక్టు నమోదు చేయాలని కర్నూలు రేంజ్ డీఐజీ ఎస్. సెంథిల్‌కుమార్ ఆదేశించారు. కర్నూలు, నంద్యాల జిల్లాల ఎస్పీలు, పోలీసు అధికారులతో డీఐజీ సెంథిల్‌కుమార్ ఆదివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ కె. రఘువీర్‌రెడ్డితో పాటు పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లపై ప్రత్యేక దృష్టి ఉంచి క్రమం తప్పకుండా వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని పేర్కొన్నారు. అలాగే రౌడీషీటర్ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలని అవసరమైతే పీడీ యాక్టు నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్‌డీపీఎస్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రాథమిక దశలోనే నిఘా పెంచి కేసుల దర్యాప్తులో వేగం పెంచి త్వరగా కేసులను పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న వారెంట్‌లను ఎగ్జిక్యూటివ్ చేయాలని తెలిపారు. ఫోక్సో కేసులలో శాస్త్రీయ సాంకేతిక ఆధారాలపై ప్రత్యేక దృష్టి సారించి కేసులో నిందితుడు తప్పించుకోవడానికి వీలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న మర్డర్, డెకాయిట్, రాబరీ తదితర కేసులలో రికవరీలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి కేసులు వీగిపోకుండా ముద్దాయిలకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈసమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) జి. వెంకటరాముడు, స్పెషల్ బ్రాంచి డీఎస్పీ జేవీ. సంతోష్, డీసీఆర్‌బీ సీఐ జయరాములు, ఎస్సై సూర్యమౌళి పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్నా లేకపోయినా పేద ప్రజల సంక్షేమమే నా ధ్యేయం

- ముస్లిం సోదరులంటే తనకు ఎనలేని ప్రేమ, అభిమానం : మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి



**బనగానపల్లెరూరల్, జూన్25, ప్రభాతవార్త:** అధికారంలో ఉన్నా లేకపోయినా పేద ప్రజల సంక్షేమమే నా ధ్యేయమని బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని షాదిఖానాను పరిశీలించి పరిసరాలలో ఉన్న చెట్లను జేసీబీతో తొలగించి షాదిఖానా పనులను పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో షాదిఖానా నిర్మాణానికి ప్రభుత్వం నుంచి రూ. కోటి రూపాయల నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. అలాగే తన సొంత నిధులు రూ. 30లక్షలు ఎంపిడివోకు డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా నాలుగు నెలల కాలంలోనే సుమారు రూ. 55లక్షలు వెచ్చించి పనులను నిర్మాణం చేయడం జరిగిందన్నారు. అలాగే నేను ఇచ్చిన రూ. 30లక్షలు రిలీజ్‌చేసి నిర్మాణ పనులు చేపడుతుండగా ఎలక్షన్ కోడ్ రావడంతో ఆ పనులను ఆపివేయడం జరిగిందన్నారు. తదనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం షాదిఖానా నిర్మాణాన్ని పట్టించుకోలేదన్నారు. ఇందులో భాగంగానే స్థానిక మైనార్టీ సోదరులు తన దగ్గరకు వచ్చి నిలిచిపోయిన షాదిఖానా నిర్మాణ పనులను ఎలాగైనా మీరు పూర్తి చేయాలని కోరడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన యువగళం బహిరంగ సభలో ఇచ్చిన మాట ప్రకారం మధ్యలో నిలిచిపోయిన షాదిఖానా నిర్మాణ పనులను నేడు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ షాదిఖానా పూర్తి కావాలంటే మరో రూ. 50 లక్షల నుండి రూ. 70లక్షల వరకు ఖర్చు అవుతుందని ఈ నిధులను కూడ తానే సమకూర్చి పనులను పూర్తిచేస్తానని ఆయన తెలియజేశారు. అదే విధంగా ఇంజనీర్లు ఇచ్చిన ఎస్టిమెంట్ ప్రకారం నాణ్యతలో ఎక్కడ కూడా రాజీ పడకుండా పనులు పూర్తిచేస్తామన్నారు. అనంతరం ముస్లింలు వివాహాలు చేసుకునేందుకు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అదే విధంగా ఈ నిర్మాణ పనులను నాలుగైదు నెలల్లో పూర్తి చేసి సంబంధిత అధికారులకు అప్పగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పట్టణంలోని ముస్లిం మైనార్టీ సోదరులంటే తనకు ఎనలేని ప్రేమ, అభిమానమని ముస్లింల కోసం నేను ఎంతవరకైనా పోరాడుతానని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురాహనుద్దీన్, టీడీపీ యువనాయకులు కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, బనగానపల్లె ముస్లిం మైనార్టీ నాయకులు రాయలసీమ సలాం, టిప్‌టాప్ కలాం, వెల్‌కంఫోటోస్టూడియో అల్తాఫ్, నుశి విష్ణువర్ధన్‌రెడ్డి, మద్దిలేటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, రమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికగా పల్లె నిద్ర -భూమా



**నంద్యాల విద్యా, జూన్ 25, ప్రభాతవార్త:** ప్రజా సమసయల పరిషాకర వేదికగా పల్లె నిద్ర చేపట్టామని భవిషత్ గ్యారెంటీఈ పథకంలో పేదల భవిషత్తుకు భరోసా లభిస్తుందని మాజీ మంత్రి ఫరూఖ్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఆఆదివరం నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం చేపట్టిన పల్లెనిద్ర కార్యక్రమానికి టిడిపి నాయకులు శ్రీకారం చుట్టారు. గ్రామానికి చేరుకున్న నాయకులకు టిడిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతలు గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు యంద్రబాబునాయుడు ఇటీవలె ప్రకటించిన భవిషత్‌కు గ్యారెంటీలో పొందుపరిచిన పథకాలను మహిళలకు వివరించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4ఏళ్ళలో పేదలు మరింత పేదలుగా మారారని, జగన్ చెబుతున్న నవరత్నాలు ఓ బూటకం అని ఎద్దేవ చేశారు. యువనేత లోకేష్ చేపట్టిన పాదయాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను చూసి మహానాడు వేదికగా భవిషత్‌కు గ్యారెంటీ పథకం ప్రకటించారని తెలిపారు. మహిళలకు ఏడాదికి ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామని, అలాగే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, నెలకు 1500లు, పిల్లల చదువుకు రూ. 18వేలు చొప్పున తల్లి ఖాతాలో జమ చేస్తామన్నారు. టిడిపి ఎప్పుడు అధికాఆరంలోకి వస్తుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని వారు తెలిపారు. కార్యక్రమంలో గురునాధరెడ్డి, లక్ష్మిరెడ్డి, కోటి లింగారెడ్డి, టిడిపి లీగల్‌సెల్ న్యాయవాదులు మనోహార్‌రెడ్డి, రాంమోహాన్‌రెడ్డి, స్తానిక టిడిపి నేతలు పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



**చాగలమర్రి, జూన్25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం చాగలమర్రి పట్టణంలోని 3,4 సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి షేక్‌బాబులాల్, ఎంపిపి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఇప్పటి వరకు అందజేసిన పథకాలతోపాటు నూతనంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు వేగంగా సేవలు అందించేందుకు చర్యలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్, మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి, మండల కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, వార్డుసభ్యులు మాబుసున్నా, సింగిల్‌విండో అధ్యక్షుడు దస్తగిరి, వైసీపీ నాయకులు రమేష్‌రెడ్డి, వెంకటరమణ, ఆర్ఎస్ఎస్ రమణ, కడ్డీల రమణారెడ్డి, చక్రంబీడీ షబ్బీర్, బొల్లవరం శ్రీనివాసరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి, బురానుద్దీన్, ఎంపిడివో మహబూబ్ దౌలా, ఏవో రంగనేతాజీ, ఏఈలు కొండారెడ్డి, షాజహాన్, షఫివుల్లా, ఈవోఆర్డీ సుదర్శన్‌రావు, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ పోల్‌ను ఢీకొన్న టెంపో

- తప్పిన ప్రమాదం



**మాధవరం(మంత్రాలయం), జూన్ 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో విద్యుత్ పోల్‌ను ఓ టెంపో ఢీకొన్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల మేరకు మధుసుదన్‌రెడ్డి అనే టీచర్ కోసిగిలో హైస్కూల్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీ అయ్యాడు. తన సామానులు మొత్తం టెంపోలో వేసుకొని మాధవరం వద్ద వెళుతుండగా రోడ్డుపై కుక్క అడ్డు రావడంతో కుక్కను తప్పించబోయి ఒక్కసారిగా పక్కనున్న విద్యుత్ పోల్‌ను ఢీకొని బోల్తా పడింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది.

## నేడు చెల్లెల చెలిమిలకు మంత్రి జయరాం రాక



**దేవనకొండ, జూన్ 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెల్లెల చెలిమిల గ్రామానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం వస్తున్నట్లు జడ్‌పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, ఎంపిపి లక్ష్మీదేవిలు ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. చెల్లెల చెలిమిల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి జయరాం పాల్గొంటారని కావున మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే 27వ తేదీన నెల్లిబండ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# వివాహితను ఎత్తుకెళ్ళిన వాలంటీర్

- వివాహితకు ఒక కూతురు -కేసు నమోదు చేసిన పోలీసులు

**మంత్రాలయం, జూన్ 25, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలకలడోణ గ్రామానికి చెందిన ఓ వివాహిత మహిళను ఓ వాలంటీర్ ఎత్తుకెళ్ళినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న వివాహిత భర్త మంత్రాలయం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. వివరాల మేరకు చిలకలడోణ గ్రామానికి చెందిన బోయ డబ్బా హనుమంతు అనేవ్యక్తి తనభార్య అయిన మహాలక్ష్మి కూతురు అయిన మానసతో పాటు నివాసం ఉంటున్నాడు. అయితే గత మూడు రోజుల క్రితం కూతురుతో పాటు తనభార్య ఎక్కడికో వెళ్ళిపోయింది. ఎక్కడ వెదికినా తనభార్య ఆచూకీ లేకపోవడంతో మంత్రాలయం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తన భార్యను చెట్నహళ్ళి గ్రామానికి చెందిన వాలంటీర్ బోయ ఆంజనేయులు అనేవ్యక్తి తీసుకెళ్ళినట్లు అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తెలిపారు.

# అస్తవ్యస్తంగా పొలాల దారులు





- దారుల వెంట రాళ్లు, నీళ్లు

**అవుకు, జూన్25, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని పొలాలకు వెళ్లే దారులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ నుండి పొలాలకు వెళ్లే దారి సరిగ్గాలేదని రైతులు పేర్కొంటున్నారు. ఎప్పుడు దారి పై నీళ్లపారుతూ రాకపోకలకు అంతరాయం కలిగిస్తుందని రైతులు వాపోతున్నారు. అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లినా ఎలాంటి ప్రయోజనంలేదని రైతులు వాపోతున్నారు. పొలాలకు వెళ్లే దారుల్లో రాళ్ల గుట్టలుగుట్టలుగా విడిచిపెట్టడంతో రాకపోకలకు తీవ్రంగా ఇబ్బంది ఏర్పడిందని రైతులు చెబుతున్నారు. ఈ దారి నుండి పూర్వం కోనాపురం గ్రామానికి ప్రజలు వెళ్లేవారని ఇప్పుడు దారి సరిగ్గాలేక రాకపోకలు నిలిచిపోయాయని ప్రజలు పేర్కొంటున్నారు. ఈ దారి నుండి ప్రజలు మెట్టుపల్లెకు వెలుతుంటారని కొంత మంది విద్యార్థులు మోడల్‌స్కూల్ మరియు కస్తూర్బా స్కూల్‌కు వెళ్లడానికి ఈ దారిని ఉపయోగిస్తారని ప్రజలు చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్ మొదలవుతుంది కనుక రైతులు పొలం పనుల నిమిత్తం ఈ దారిని ఉపయోగిస్తుంటారని కాని ఈ దారి గుండా రాళ్లగుట్టలు దారి పైనా నిత్యం నీరు పారుతుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని త్వరగా రైతుల సమస్యలను పరిష్కరించాలని పొలాలకు వెళ్లడానికి రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా దారులను ఏర్పాటు చేయించాలని రైతులు కోరుతున్నారు.

**పొలాలకు వెళ్లడానికి సరైన దారిలేక ఇబ్బందులు పడుతున్నాం - రామకృష్ణ:** పొలాలకు వెళ్లడానికి సరైన దారిలేక ఇబ్బందులు పడుతున్నామని అదే విధంగా ఈ దారి నుండి ప్రజలు, విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారని వారు కూడా దారి అస్తవ్యస్తంగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఖరీఫ్ సీజన్ మొదలవుతుంది కనుక సంబంధిత అధికారులు స్పందించి దారి బాగుచేయాలని కోరుతున్నాను.

# పీఎం ఆవాస్‌యోజన ఇళ్లు ప్రారంభం



**అవుకు, జూన్25, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పూర్తయిన ఇంటిని గృహప్రవేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో, మాజీ జెడ్పీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర అదనపు కార్యదర్శి గుండం సూర్యప్రకాష్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ బాలచంద్రుడు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య



**ఆదోనిలీగల్, జూన్25, ప్రభాతవార్త ;** ఆదోని-ఇస్వీ అప్ రైల్వే లైన్ కి.మీ. యే. 499/15 వద్ద జి. విజయ్(32) అనే వ్యక్తి అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. రైల్వే ఎస్ఐ ఎం. రామస్వామి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయ్ అనే వ్యక్తిది మద్దికెర మండలం ఎం. అగ్రహారం గ్రామమని, ఊరిలో వ్యవసాయంలో నష్టం రావడంతో భార్యా, పిల్లలతో ఆదోనికి 20 రోజుల క్రితం వచ్చి నివాసముంటున్నాడు. అప్పుల బాధ తాళలేక, జీవితంపై విరక్తి చెంది ఆదివారం ఉదయం 8;15 గంటల సమయంలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ఐ తెలిపారు.

## గుండం చొరవతో ఆలయ నిర్మాణానికి దాతల వితరణ

**బనగానపల్లె, జూన్25, ప్రభాతవార్త:** వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త గుండం శేషిరెడ్డి సహకారంతో పలువురు దాతలు ముందుకు వచ్చి పలుకూరు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి తమ వంతు విరాళాలు అందజేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం బేతంచెర్ల పట్టణానికి చెందిన సోమశేఖర్ రూ. 20వేలు విరాళాన్ని గుండం శేషిరెడ్డి చొరవతో అందజేశారు. ఈ విరాళం మొత్తాన్ని పలుకూరు గ్రామంలోని గుండం శేషిరెడ్డి నివాసం వద్ద ఆయన సమక్షంలో దాత తరుపువారు వడ్డెపేట కాలనీవాసులకు అందజేశారు. ఈ సందర్భంగా వడ్డెపేటకు చెందిన ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం వైసీపీ నేత గుండం శేషిరెడ్డి సహకారం మరువలేనిదన్నారు. ఆయన తమకు తెలిసిన దాతలు అందరితో విరాళాలు ఇప్పించేందుకు సహకరిస్తున్నారని తెలిపారు. ఇందుకు ఆలయ నిర్మాణ కమిటీ తరుపున గుండం శేషిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు గుండం శేషిరెడ్డి కుటుంబానికి మరియు దాత సోమశేఖర్ కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలుకూరు ఉపసర్పంచ్ శివకృష్ణ, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

